# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 134 | బుధవారం | 27-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


# 'వీరభద్రుడు' ఎఫెక్ట్

## 'విశ్వనాథ్ అండ్ సన్స్'కు భారీ డిమాండ్



సూర్య తాజాగా నటించిన చిత్రం 'కరుప్పు'. ఇందులో త్రిష హీరోయిన్‌గా నటించగా, ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేశారు. విడుదలైన మొదటి రోజే ఈ సినిమాకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి టాక్ లభించింది. దీంతో టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ మంచి కలెక్షన్లను రాబడుతుంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం రాయలసీమ మినహా ఆంధ్ర ఏరియాలో 'వీరభద్రుడు' సినిమాను మూడు కోట్ల రేషియోలో అడ్వాన్సులపై ఇచ్చినట్లయితే, దాదాపు 6 కోట్ల వరకు వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయని సమాచారం. దీంతో ప్రస్తుతం సూర్య నటిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై క్రేజ్ పెరిగినట్లు తెలుస్తోంది.

'వీరభద్రుడు' తమిళ డబ్బింగ్ సినిమా అయినప్పటికీ మంచి టాక్ రావడంతో భారీ కలెక్షన్ల దిశగా దూసుకెళ్తోంది. ఇక సూర్య నటిస్తున్న తొలి తెలుగు చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. ఈ సినిమాకు వరుస విజయాలతో జోష్‌లో ఉన్న వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నాడు. నాగ వంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీంతో రాయలసీమ మినహా ఆంధ్ర ఏరియాకు ఈ సినిమా మేకర్స్ 10 నుంచి 12 కోట్ల ఎన్ఆర్ఏ రేటు చెబుతున్నట్లు సమాచారం. ఇలా 'వీరభద్రుడు' సినిమా ప్రభావంతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాకు డిమాండ్ పెరిగినట్లు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ చిత్రంలో మమితా బైజు, రవీనా టాండన్, రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రల్లో కనిపించనుండగా జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# డిప్యూటీ సీఎం పవన్‌తో ముగిసిన నిర్మాతల భేటీ



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో రాజమండ్రిలో టాలీవుడ్ సినీ నిర్మాతల బృందం భేటీ విజయవంతంగా ముగిసింది. వచ్చే వారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' సినిమాకు థియేటర్ల కేటాయింపులు, ప్రత్యేక ప్రదర్శనల విషయంలో వస్తున్న ఇబ్బందుల నేపథ్యంలో ఈ భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. సమావేశం అనంతరం టాలీవుడ్ ప్రముఖ నిర్మాతల మండలి ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ.. 'పెద్ది' సినిమా థియేట్రికల్ విడుదలకు ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేవని అధికారికంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ భేటీలో కేవలం 'పెద్ది' సినిమా ఇష్యూస్ మాత్రమే కాకుండా.. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సింగిల్ థియేటర్ల పర్సంటేజ్ వివాదం, టికెట్ రేట్ల ఆప్టిమైజేషన్, ఇతర పరిశ్రమ సంబంధిత ఇబ్బందులను నిర్మాతలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. సినీ రంగానికి చెందిన అన్ని వర్గాల సమస్యలను తాము కూలంకషంగా పరిశీలిస్తున్నామని, పరిశ్రమ మనుగడకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ వారికి భరోసాను ఇచ్చినట్లుగా తెలిపారు. ఏపీలో సినిమా ఇండస్ట్రీ సమస్యలను త్వరలోనే అధికారికంగా జీవోల రూపంలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లుగా నిర్మాతలు పేర్కొన్నారు.

'పెద్ది' గ్రాండ్ రిలీజ్ ఫిక్స్..

మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన రూ.350 కోట్ల భారీ బడ్జెట్ చిత్రం 'పెద్ది' ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ఇంటర్నెట్‌ను షేక్ చేయగా, ప్రమోషన్స్ కూడా జోరుగా సాగుతున్నాయి. తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యంతో థియేటర్ల పంపిణీ సమస్యలు సద్దుమణగడంతో జూన్ 4న ఈ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి స్క్రీన్లలో ఎలాంటి సమస్య లేకుండా రిలీజ్ కాబోతోంది.



# జాన్వీ చూపంతా సౌత్‌పైనే

శ్రీదేవి, బోనీ కపూర్‌ల ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. హిందీ సినిమాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించిన జాన్వీ అక్కడ మంచి గుర్తింపు సంపాదించుకున్న తర్వాత సౌత్ సినిమాల్లో నటించేందుకు ఆసక్తి చూపించింది. అందులో భాగంగా 'దేవర పార్ట్ 1' చిత్రంతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ మంచి విజయం సాధించడంతో ఆమెకు సౌత్‌లో కూడా మంచి గుర్తింపు లభించింది. తాజాగా ఈమె 'పెద్ది' అనే మరో తెలుగు సినిమాలో హీరోయిన్‌గా నటించింది.

ఈ సినిమా మరికొంత కాలంలో విడుదల కానుంది. ఇక తాజాగా ధ్రువ్ విక్రమ్ హీరోగా తెరకెక్కనున్న ఓ కోలీవుడ్ చిత్రానికి కూడా జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ వార్తతో బాలీవుడ్ కంటే సౌత్ సినిమాలపైనే జాన్వీ ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక జాన్వీ నటించిన 'పెద్ది' సినిమా మంచి విజయం సాధిస్తే ఆమెకు సౌత్ ఇండస్ట్రీ నుంచి మరిన్ని భారీ అవకాశాలు రావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జననాయగన్

## రిలీజ్ డేట్ ప్రకటించిన టీమ్



కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ నటించిన 'జననాయగన్' చిత్రం విడుదలకు ఎట్టకేలకు విముక్తి కలిగింది. ఆయన తన రాజకీయ రంగ ప్రవేశానికి ముందు నటించిన ఈ చిత్రం రిలీజ్‌కు సెన్సార్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో షూటింగ్ పూర్తైనప్పటికీ రిలీజ్‌కు మాత్రం నోచుకోలేదు. అంతే కాకుండా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయ్ అత్యధిక మెజారిటీతో తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటికీ ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయకపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఎట్టకేలకు జననాయగన్ సినిమా రిలీజ్‌కు ముహూర్తం ఖాయం అయిందంటూ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు ఓ సరికొత్త పోస్టర్‌ను షేర్ చేస్తూ.. 'కష్టాలు, సవాళ్లను అధిగమించి, చివరకు వచ్చేశాం.. జననాయగన్ జూన్ 19, 2026 గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అయింది.. నాయకుడు వచ్చేశాడు' అంటూ తెలిపారు. ప్రజెంట్ ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. పండుగ చేసుకుంటున్నారు ఫ్యాన్స్. కాగా.. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు.

# హైదరాబాద్ లో మరో గెస్ట్ హౌస్



రెబల్ స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కృష్ణం రాజు వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టిన రెబల్ స్టార్ ప్రభాస్.. తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. పాన్ ఇండియా స్టార్ హీరోగా ఎదిగి... దూసుకు వెళ్తున్నారు. కోట్లల్లో రెమ్యూనరేషన్ తీసుకుంటూ సక్సెస్ హీరోగా రఫ్ఫాడిస్తున్నారు. అయితే అలాంటి రెబల్ స్టార్ ప్రభాస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో తన డ్రీమ్ హౌస్ నిర్మించుకునేందుకు ప్రభాస్ నిర్ణయం తీసుకున్నట్లు టాక్ నడుస్తోంది.

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో డ్రీమ్ హౌస్ కు ప్లాన్

రెండు సంవత్సరాల కిందట కొన్న ల్యాండ్ లో పనులు ప్రారంభించేందుకు ప్రభాస్ సిద్ధమయ్యారట. ఆయనకు రాయ దుర్గంలో గెస్ట్ హౌస్ ఇప్పటికే ఉంది. ఇటీవల ఆ ఏరియా చాలా బిజీగా మారిపోయింది. ఈ తరుణంలో మరో మ్యాన్షన్ కట్టు కోవాలని ప్రభాస్ డిసైడ్ అయ్యారట. ఈ మేరకు టాలీవుడ్ సర్కిల్స్ లో ఓ న్యూస్ వైరల్ గా మారింది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో హైదరాబాద్ మహా నగరం చుట్టు పక్కల వ్యవసాయ భూములను కూడా ప్రభాస్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 135 | బుధవారం | 27-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# 3 రోజుల్లోనే భారీ కలెక్షన్స్ రాబట్టిన 'దృశ్యం-3'



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇప్పటికీ వరుస సినిమాల్లో నటిస్తూ కుర్ర హీరోలకు గట్టి పోటీనిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ హిట్లు సాధిస్తున్న ఆయన క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానూ నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. జీనియస్ డైరెక్టర్ జోసెఫ్ దర్శకత్వంలో వచ్చిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం-3'. ముందుగా వచ్చిన రెండు భాగాలు బ్లాక్ బస్టర్ హిట్ కాగా.. మూడో పార్ట్ కూడా ఊహించని విధంగా విడుదలైన రోజు నుంచి యావరేజ్ టాక్ దక్కించుకుంటున్నప్పటికీ కలెక్షన్ల పరంగా మాత్రం భారీగా రాబడుతోంది. మూడే రోజుల్లో రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సరికొత్త రికార్డ్ సృష్టించింది. మిక్స్డ్ టాక్ వచ్చినప్పటికీ జార్జ్‌కుట్టి పాత్రపై ఉన్న క్రేజ్ కారణంగా తొలి వారంలోనే భారీ కలెక్షన్లు రాబడుతూ దూసుకుపోతోంది. ఈమేరకు మోహన్ లాల్ ట్విట్టర్ ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచింది.

ఈ విషయాన్ని తెలుపుతూ.. "13 సంవత్సరాలుగా ఈ ప్రయాణంలో మాతో పాటు ఉన్నందుకు ధన్యవాదాలు. ఈ కథపై మీకున్న ప్రేమ మద్దతు, నమ్మకం మమ్మల్ని వినమ్రులను చేస్తూనే ఉన్నాయి" అని మోహన్‌లాల్ రాసుకొచ్చారు. కాగా.. ట్రేడ్ వర్గాల ప్రకారం.. ఇప్పటికి 'దృశ్యం-3' సినిమా మూడు రోజుల్లో రూ.117.17 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు బుక్‌పై షోలో మూడో రోజు ఏకంగా 362.05కే టికెట్లు అమ్ముడైనట్లు మేకర్స్ వెల్లడించగా.. మే24న సండే కావడంతో కలెక్షన్లు మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దృశ్యం ఫ్రాంచైజీని తెలుగులోనూ రీమేక్ చేసిన విషయం తెలిసిందే. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన మొదటి రెండు భాగాలను తెలుగులో తీశారు. కానీ ఇప్పుడు 'దృశ్యం-3' చిత్రాన్ని రీమేక్ చేయకుండా తెలుగులోకి డబ్బింగ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

# కార్తి బర్త్‌డే ట్రీట్



కోలీవుడ్ వర్సటైల్ యాక్టర్, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో 'యుగానికి ఒక్కడు', 'ఆవారా' చిత్రాలతో సుస్థిర స్థానం సంపాదించుకున్న స్టార్ హీరో కార్తి మే 25 తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ 'సితార ఎంటర్‌టైన్‌మెంట్స్' అధినేత, ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ కార్తికి బర్త్‌డే విషెస్ చెప్తూ ఒక అదిరిపోయే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ చేశారు.

కార్తి సరసన మోస్ట్ హాపెనింగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ క్రేజీ చిత్రాన్ని అనౌన్స్ చేస్తూ.. ఈ సినిమా ప్రేక్షకులకు ఎలాంటి వింటేజ్ మ్యాజిక్‌ను అందించబోతుందో హింట్ ఇచ్చారు. నిర్మాత నాగవంశీ తన అఫీషియల్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కార్తితో ఉన్న ఒక అద్భుతమైన ఫోటోను పంచుకుంటూ 'కార్తికి జన్మదిన శుభాకాంక్షలు. సెలబ్రేట్ చేసుకోవడానికి ఇది మరొక ప్రత్యేకమైన సమయం.. కొన్నేళ్ల క్రితం మనం థియేటర్లలో 'ఆవారా' సినిమా చూస్తున్నప్పుడు ఎలాంటి థ్రిల్, ఆనందాన్ని అయితే అనుభవించామో.. సరిగ్గా అలాంటి వింటేజ్ జాయ్‌ను మళ్లీ గుర్తుచేసేలా ఈ సినిమాలో కార్తి గారిని మీ ముందుకు తీసుకురాబోతున్నందుకు నాకు చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది . దీనిని మనం చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నాం ' అని నాగవంశీ పేర్కొన్నారు.


# "షూటింగ్ లేకపోతే అదే పని"



బాలనటిగా 'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌తో దేశవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది అవికా గోర్. ఆ తర్వాత 'ఉయ్యాల జంపాల' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా మారింది. అయితే, ప్రేక్షకుల ముందే చిన్నపిల్ల వయసు నుండి హీరోయిన్ స్టేజ్ వరకు ఎదిగిన ఈ ముద్దుగుమ్మపై గత కొంతకాలంగా ప్లాస్టిక్ సర్జరీలు, కాస్మోటిక్ ట్రీట్‌మెంట్లు చేయించుకుందంటూ పలు గాసిప్స్ వినిపిస్తున్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అవికా గోర్ ఈ రూమర్లపై ఓపెన్‌గా స్పందించి గట్టి క్లారిటీ ఇచ్చారు.

ఇటీవలే 'అగ్లీ స్టోరీ' చిత్రంతో అలరించిన అవికా.. 'నేను ముఖంపై ఒక చిన్న ట్రీట్‌మెంట్ తీసుకున్న మాట వాస్తవమే. కానీ, అది అందం కోసం కాదు.. కేవలం నా ముఖంపై ఉన్న పింపుల్స్ (మొటిమలు) తొలగించుకోవడానికి మాత్రమే. దురదృష్టవశాత్తూ అది కూడా సరిగా పనిచేయలేదు. ఒక నటిగా స్క్రీన్‌పై అందంగా కనిపించడం ముఖ్యం కాబట్టి అవసరాన్ని బట్టి అప్పుడప్పుడు పార్లర్‌కు వెళ్లి బ్లడ్ సెల్స్ క్లీనింగ్, బైఫిషియల్ లాంటివి చేయించుకునేదాన్ని తప్ప సర్జరీలు కాదు. నాకు 7 ఏళ్ల వయసున్నప్పటి నుండే మేకప్ వేసుకోవడం అలవాటైంది. నా చర్మాన్ని కాపాడుకోవడానికి సన్‌స్క్రీన్ ఎక్కువగా వాడతాను. చిన్న టాటూ వేయించుకోవాలన్నా, కనీసం హెయిర్ కట్ (జుట్టు కత్తిరించుకోవడం) చేయించుకున్నా అమ్మ పర్మిషన్ కావాలి..అలాంటిది పెద్ద కాస్మోటిక్ సర్జరీలు ఎలా చేయించుకోగలను?' అని అవికా ప్రశ్నించింది. అలాగే 'నా శరీరం తత్వం ఏంటంటే.. చాలా త్వరగా బరువు పెరుగుతాను, అంతే వేగంగా బరువు తగ్గుతాను. షూటింగ్స్ లేకపోతే తినడమే పనిగా పెట్టుకుంటాను. వయసు పెరిగే కొద్దీ అమ్మాయిల శరీరంలో సహజంగానే మార్పులు వస్తాయి. కానీ, నన్ను చిన్నప్పటి నుండి చూస్తున్న జనాలకు ఆ మార్పులు చూసి ప్లాస్టిక్ సర్జరీ అనుకుని వదంతులు సృష్టించారు. కానీ సమంత, రష్మిక మందన్నా, పూజా హెగ్డే వంటి వారు తమ బాడీని ఎంత పర్‌ఫెక్ట్‌గా ఉంచుకుంటారో చూసి తాను ఎంతో ఇన్‌స్పైర్ అయ్యానని, వారిలాగే తాను కూడా కాస్త కష్టమైనా జిమ్‌లో వర్కవుట్స్ చేస్తూ బరువు తగ్గా' అని అవికా గోర్ పేర్కొంది.

# "దాన్ని బూతులా ఎందుకు చూస్తారు?



వెండితెరపై నటనతో మెప్పించే నటీమణుల గ్లామర్ వెనుక ఎన్నో తెలియని నిజాలు, గుండెల్ని పిండేసే జ్ఞాపకాలు దాగి ఉంటాయి. చైనాలో ఎంబీబీఎస్ చదివి, హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో డాక్టర్‌గా పనిచేసి.. ఆ తర్వాత సినిమాలపై ఇష్టంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అచ్చతెలుగు నటి కామాక్షి భాస్కర్ల. 'మా ఊరి పొలిమేర', 'విరూపాక్ష' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన చిన్నతనంలో ఎదురైన ఘోరమైన లైంగిక వేధింపులు, రిలేషన్‌షిప్స్, మరియు బ్రేకప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు సామాజికంగా పెద్ద చర్చకు దారితీశాయి.

ఒక టాక్ షోలో మాట్లాడుతూ.. తాను కేవలం నాలుగేళ్ల వయసులోనే చవిచూసిన లైంగిక వేధింపుల నరకాన్ని బయటపెట్టి అందరినీ షాక్‌కు గురిచేశారు.. కామాక్షి మాట్లాడుతూ.. 'అందరూ నాలాగా ఆలోచించాలని లేదు.. కానీ నేను కేవలం 4 ఏళ్ల వయసులోనే మొదటిసారి లైంగిక వేధింపులకు గురయ్యాను. ఆ తర్వాత టీనేజ్‌లో కూడా మరో మూడేళ్ల పాటు దారుణమైన వేధింపులను ఎదుర్కొన్నాను. ఇంత చిన్న వయసులోనే ఇలాంటి దారుణమైన పరిస్థితులను అనుభవించిన ఏ అమ్మాయికైనా తన శరీరం మీద ఎలాంటి మోహం ఉంటుంది? అందుకే నా విషయంలో శారీరక కోరికలు, ఆకర్షణలు చచ్చిపోయాయి' అని తెలిపింది. అంతే కాదు..

'నా జీవితంలో ఇప్పటివరకు 3 బ్రేకప్స్ అయ్యాయి. ఇద్దరి పరస్పర అంగీకారంతోనే జరిగాయి. ఒక రిలేషన్‌లో కేవలం మన స్వార్థం చూసుకోకూడదు, అవతలి వ్యక్తి అంచనాలను కూడా గౌరవించాలి. మా ఇష్టాలు వేరువేరుగా ఉనందు వల్లే మేము విడిపోయాం. ఇక సమాజంలో 'సెక్స్' అనే పదాన్ని ఏదో బూతులా చూస్తారు, అది నాకు అర్థం కాదు. చేతులు కలపడం దగ్గర నుండి సెక్స్ వరకు అన్నీ శారీరక, మానసిక శక్తుల మార్పిడే. మనసులోని ఆలోచనలను పంచుకోవడం గొప్పదైనప్పుడు, శారీరక కలయికను తప్పుగా చూడటం కరెక్ట్ కాదు' అని ఆమె తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం కామాక్షీ ఇంత ఓపెన్‌గా మాట్లాడటం సంచలనంగా మారింది. ఆమె ధైర్యాన్ని నెటిజన్లు అభినందిస్తూ, చిన్న పిల్లల రక్షణపై తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE


Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 134 | బుధవారం | 27-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


## లక్కీ చార్మ్‌గా మారిన త్రిష



సౌత్ ఇండస్ట్రీలో ఎవర్ గ్రీన్ బ్యూటీగా దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఓ సంచలన రికార్డును తన ఖాతాలో వేసుకుని వార్తల్లో నిలిచారు. కోలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ముగ్గురు టాప్ స్టార్ హీరోలు.. విజయ్, అజిత్ కుమార్, సూర్యల కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ చిత్రాలలో త్రిషనే హీరోయిన్‌గా ఉండటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిష కాంబినేషన్‌లో వచ్చిన 'లియో' చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 600 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి విజయ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇక అజిత్ కుమార్ హీరోగా వచ్చిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ కూడా అజిత్ కెరీర్‌లోనే బెస్ట్ కలెక్షన్లు సాధించిన సినిమాగా రికార్డు క్రియేట్ చేసింది.

ఇటీవల సూర్య హీరోగా విడుదలైన చారిత్రాత్మక చిత్రం 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఈ ముగ్గురు స్టార్ హీరోల కెరీర్ బెస్ట్ సినిమాల్లో త్రిషనే హీరోయిన్ కావడంపై ఒక నెటిజన్ సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ పెట్టారు. "ఈ హీరోలందరి కెరీర్ మైల్‌స్టోన్ బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక లక్కీ చార్మ్ త్రిష మ్యాజిక్ ఉంది" అంటూ సదరు అభిమాని ట్వీట్ చేశారు. ఈ విషయంపై త్రిష ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ హార్ట్ ఎమోజీలను జత చేయడమే కాకుండా థాంక్స్ చెప్పారు. త్రిష కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, సినిమాలకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారుతోందని అంతా చర్చించుకుంటున్నారు.



## నా ఫ్యాన్స్ గర్వపడే సినిమా ఇది

స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్‌లో నటిస్తూ స్వయంగా నిర్మిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా ఇంటి బంగారం'. 'ఓ బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సమంత – టాలెంటెడ్ లేడీ డైరెక్టర్ నందినీ రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగిన 'మా ఇంటి బంగారం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సమంత, దర్శకురాలు నందినీ రెడ్డి, ఆమె భర్త రాజ్ పంచుకున్న ఆసక్తికరమైన విశేషాలు ఇక్కడ చూద్దాం.

'మా కోసం ఇక్కడికి తరలివచ్చిన ప్రతి ఒక్క అభిమానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమే నన్ను ముందుకు నడిపిస్తోంది. దర్శకురాలు నందినీ రెడ్డి, రాజ్ ప్రతి విషయంలోనూ పర్‌ఫెక్ట్‌గా ఉంటారు. వారితో పని చేయడం అద్భుతమైన అనుభూతి. ఇప్పటివరకు వారితో నాకు ఎలాంటి చిన్న వాదన గానీ, చేదు అనుభవం గానీ ఎదురవ్వలేదు. ఈ సినిమాలో ప్రతి ఒక్క ఎమోషన్ ఉంది. యాక్షన్, డ్రామా, కామెడీ కలగలిసిన ఒక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. దయచేసి అందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయండి. సమంత అభిమానులంతా ఖచ్చితంగా గర్వపడేలా ఈ సినిమా ఉంటుంది' అని సామ్ ధీమా వ్యక్తం చేశారు.డైరెక్టర్ నందినీ రెడ్డి మాట్లాడుతూ.. 'సమంత రోజురోజుకూ ఒక నటిగా ఎదుగుతూనే ఉంది. ఆమె గత సినిమాలకు, ఈ నాటి నటనకు మధ్య చాలా వ్యూజ్ డిఫరెన్స్ ఉంది. సమంత ఇప్పుడు నెక్స్ట్ లెవెల్‌కు చేరుకుంది. ఈ సినిమాలో యాక్షన్, కామెడీ, ఎమోషన్.. ఇలా ప్రతి సీన్‌లోనూ ఆమె అద్భుతంగా నటించింది. డైరెక్టర్‌గా కాకుండా, నేను కూడా ఒక ఫ్యాన్‌లా కళ్లప్పగించి ఆమె నటనను చూశాను. ఈ సినిమా అందరినీ అలరించే ఒక పెద్ద బ్లాస్ట్ అవుతుంది" అని చెప్పారు. సమంత భర్త రాజ్ మాట్లాడుతూ..' 'మా ఇంటి బంగారం' అనే టైటిల్ వినడానికి ఎంతో సాఫ్ట్‌గా, అనురాగం, ప్రేమతో కూడినదిగా అనిపిస్తుంది. కానీ, ఈ హోమ్లీ టైటిల్ వెనుక ఒక చీకటి కోణం, విపరీతమైన పగ దాగి ఉన్నాయి. సమంతకు, నందినికి మధ్య ఉన్న సాన్నిహిత్యం, బాండింగ్ అందరికీ తెలిసిందే. అందుకే ఈ కథకు నందినీ రెడ్డి అయితేనే పర్‌ఫెక్ట్ న్యాయం చేయగలదని మేము ఆమెను దర్శకురాలిగా ఎంపిక చేశాం' అని వెల్లడించారు.

## పెళ్లి చేసుకోవడంకంటే కుక్కను పెంచుకోవడం బెటర్

టాలీవుడ్ నటి ఒకప్పుడు 'కలర్స్' అనే టీవీ షో ద్వారా ఇండస్ట్రీకి పరిచయమై, కలర్స్ స్వాతిగా మారారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, మలయాళ చిత్రాల్లో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా తెలుగులో సూపర్ హిట్ చిత్రాలతో మెప్పించిన ఆమె చివరగా 'మంత్ ఆఫ్ మధు' అనే సినిమాలో కనిపించారు. ఆ తర్వాత నుండి ఆమె ఇండస్ట్రీకి కాస్త దూరంగా ఉంటున్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే వివాహం చేసుకున్న స్వాతి.. ఆ తర్వాత భర్తతో వచ్చిన మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకుని విడిపోయారు. అప్పటి నుండి నిత్యం తన పర్సనల్ లైఫ్ విషయాలపై ఓపెన్‌గా స్పందిస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా పెళ్లి, బంధాలపై ఆమె చేసిన కొన్ని బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట సంచలనంగా మారాయి.

ఓ ఇంటర్వ్యూలో స్వాతి మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో రిలేషన్‌షిప్స్ ఎలా మారిపోయాయో వివరించారు. "ఈ రోజుల్లో ఒక మనిషిని పూర్తిగా నమ్మి, పెళ్లి చేసుకుని, జీవితాంతం కలిసి ఉండటం అనేది చాలా కష్టమైన విషయంగా మారిపోయింది. భాగస్వాముల మధ్య ఒకరినొకరు అర్థం చేసుకునే ఓపిక ఎవరికీ ఉండటం లేదు. అందుకే, ఎవరినో ఒకరిని పెళ్లి చేసుకుని, ప్రతిరోజూ గొడవలతో మానసిక ప్రశాంతతను పూర్తిగా కోల్పోవడం కన్నా.. హాయిగా ఒక కుక్కను పెంచుకోవడం చాలా బెటర్" అని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. మనుషుల కంటే జంతువులే నమ్మకమైనవని స్వాతి అభిప్రాయపడ్డారు. "మనం పెంచుకునే మూగజీవాలు మనకు ఎప్పుడూ నమ్మకంగా ఉంటాయి. ఎలాంటి షరతులు, కండిషన్లు లేకుండా మనల్ని ఎల్లప్పుడూ ప్రేమిస్తూనే ఉంటాయి. కానీ మనుషుల బంధాల్లో ఆ నమ్మకం కరువైంది" అని ఆమె చెప్పుకొచ్చారు.



## చరణ్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ గా చేసిన సినిమా పెద్ది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ సినిమా వస్తోంది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ మూవీలో రామ్ చరణ్ హీరోగా చేస్తుండగా, హీరోయిన్ గా జాన్వీ కపూర్ మెరువనున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్.. గౌరనాయుడు అనే రోల్ చేస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీత స్వరాలు అందిస్తుండగా... వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రి మూవీ మేకర్స్ ఆధ్వర్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

అదే జూన్ 4వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుండగా ఇప్పటికే ట్రైలర్ లాంచ్ చేశారు. దీంతో సినిమాపై హైప్ అమాంతం పెరిగింది. అయితే సినిమా రిలీజ్ కు మరో వారం రోజుల సమయం ఉన్న నేపథ్యంలో.. జనాలకు మరింత దగ్గరగా పెద్ది సినిమాను తీసుకువెళ్లేందుకు చిత్ర బృందం ప్లానింగ్ చేస్తోంది. ఇందులో భాగంగానే రెండో ట్రైలర్ కూడా రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారట. దీనిపై త్వరలోనే ప్రకటన కూడా రానున్నట్లు టాక్ నడుస్తోంది.